

జెడ్పీచైర్మన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## జెడ్పీ చైర్మన్‌కు ఘన నివాళి

నారాయణపేట టౌన్, డిసెంబర్ 6 : జనగామ జెడ్పీ చైర్మన్ సంతోష్‌రెడ్డి మృతికి నివాళిగా బుధవారం సింగారం చౌరస్తా వద్ద ఉన్న పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రకాంత్, పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, కౌన్సిలర్ గురులింగం, మైనార్టీ అధ్యక్షుడు మహిమూద్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, సుభాశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహన

పెబ్బేరు, డిసెంబర్ 6 : హైదరా బాద్‌లోని మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాల యానికి చెందిన విద్యార్థులు బుధవారం క్షేత్రస్థాయి అవగాహన నిమిత్తం పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామాన్ని సందర్శించారు. గ్రామ జీవితం, వ్యవసాయంలో భౌతిక, సామాజిక అంశాలపై సమగ్ర అవగాహన పెంపొందించేందుకు పార్టిసిపేటర్ రూరల్ అప్రైజల్ నిర్వహించారు. రైతులతో కలిసి వ్యవసాయ శిక్షణ పద్ధతులను అధ్యయనం చేశారు. అదే విధంగా వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే విధానాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు ఆంజనేయులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం..

ఊట్కూర్, డిసెంబర్ 6 : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ..బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గెలుపునకు అహర్నిశలు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యకర్తలు నిరాశ చెందొద్దని, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

ధన్వాడ, డిసెంబర్ 6 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మట్లాడుతూ రైతుబంధు పథకంలో భాగంగా వెంటనే రైతులకు పెట్టుబడి సాయం అందించాలన్నారు. ఉచితంగా నాణ్యమైన 24గంటలు కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, కాళప్ప, నర్సింహారెడ్డి, సత్యారెడ్డి, వెంకట్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి



రమేశ్‌గౌడ్ (ఫైల్)

ధన్వాడ, డిసెంబర్ 6 : ధన్వాడ మండలంలోని గోటూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రమేశ్ గౌడ్ బుధవారం పాఠశాలలో ఉండగా గుండెపోటు వచ్చింది. చికిత్స నిమిత్తం దవాఖాన తరలిస్తుండగా మృతిచెందినట్లు హెచ్‌ఎం తెలిపారు. మరికల్ మండలం పెద్దచింతకుంట గ్రామానికి చెందిన రమేశ్ గౌడ్ ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిగా గోటూర్‌లో పనిచేస్తున్నారు.

## మంచి మనస్సు చాటుకున్న విద్యుత్ ఏఈ

పెద్దమందడి, డిసెంబర్ 6: నిరుపేద ఆడబిడ్డ పెండ్లికి విద్యుత్ శాఖ ఏఈ కొండన్న రూ.10వేలు ఆర్థిక సాయం చేసి మంచి మనస్సు చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన వాకిటి వేణు తన అక్క, బావ మృతి చెందగా వారి ముగ్గురు కూతుళ్ల బాధ్యతను తీసుకున్నారు. ఇద్దరు మేన కోడళ్లకు వివాహాలు చేయగా మూడో అమ్మాయికి వివాహం చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ కొండన్న అమ్మాయి పెండ్లికి ఆర్థిక సాయాన్ని అందజేశారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ఏఈ కొండన్న



వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వనపర్తి మహిళా డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థినులు, అధ్యాపకులు



ఊట్కూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

- **ఊరూరా అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం ఆయా మండలాల్లోని ప్రధాన చౌరస్తాల్లో అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులర్పించారు. సమాజంలో కుల నిర్మూలనకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన అంబేద్కర్ జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు సూచించారు.

**-నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, డిసెంబర్ 6**



పెబ్బేరులో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



శ్రీరంగాపురంలో నివాళులర్పిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు



ఆత్మకూరు: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్



కృష్ణ: అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ధన్వాడలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అఖిలపక్ష నాయకులు



జాజాపూర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీచర్లు, విద్యార్థులు



నిడుగుర్తిలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



మక్తల్ టౌన్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు



మున్ననూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆయా పార్టీల నాయకులు



బండరావిపాకులలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆయా పార్టీల నాయకులు



ఖిల్లాఘణపురంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

## సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

మాగనూర్, డిసెంబర్ 6 : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై మన్నన్ అన్నారు. ఎస్పీ శ్రీయోగేశ్ గౌతమ్ ఆదేశాల మేరకు మండలంలోని కొత్తపల్లి లో బుధవారం సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీకు గిఫ్ట్‌లు వచ్చాయని, మీరు లక్కీ డ్రా లో గెలుపొందారని వచ్చే కాల్స్, మెసేజ్‌లతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే 1930 లేదా 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఉమేశ్ గౌడ్, రాజశేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## డయల్ 100కాల్స్‌కు వేగంగా స్పందించాలి

నారాయణపేట, డిసెంబర్ 6 : బ్లూకోల్ట్స్, పెట్రో కార్స్ పోలీసులు డయల్ 100 కాల్స్‌కు వేగవంతంగా స్పందించాలని సీఐ జనార్దన్ అన్నారు. బుధవారం వీసీ ద్వారా జిల్లాలోని బ్లూకోల్ట్స్, పెట్రోకార్స్ సిబ్బందికి ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడటంలో బ్లూకోల్ట్స్, పెట్రో కార్స్ సిబ్బంది ముందుండాలన్నారు.

## పొలం దారి గొడవలో వ్యక్తి మృతి

వనపర్తి రూరల్, డిసెంబర్ 6 : పొలానికి వెళ్లే దారి గురించి జరిగిన గొడవలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కడుకుంట్ల గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై నాగన్న కథనం ప్రకారం గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి పక్క పొలాన్ని అంజనేయులు అనే వ్యక్తి కౌలుకు తీసుకొని సాగు చేసుకున్నాడు. పంట కోసి ధాన్యాన్ని ట్రాక్టర్‌లో తీసుకెళ్తుండగా సుధాకర్‌రెడ్డి తన పొలంలో నుంచి వెళ్లకూడదని అంజనేయులతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో అంజనేయులు సుధాకర్‌రెడ్డిపై దాడి చేయడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. బాధితుడిని ప్రభుత్వం దవాఖానకు తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు ఆంజనేయులుపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

## రేణుకా ఎల్లమ్మ ఆలయ ముఖద్వారం ప్రారంభం

మరికల్, డిసెంబర్ 6 : మండలంలోని తీలేరు గ్రామ స్టేజీ వద్ద నూతనంగా రూ.8లక్షలతో నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయ ముఖద్వారం బుధవారం సర్పంచ్ రేవతమ్మ, నారాయణపేట డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి దంపతులు ప్రారంభించారు. ప్రారంభం అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు బజరప్ప, తిమ్మారెడ్డి, రవికుమార్, రాములు, వెంకటేశ్, రాంచంద్రయ్య, బాల్‌రాజ్, ప్రశాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట, డిసెంబర్ 6 : ఈనెల 30న పట్టణంలోని జిల్లా కోర్టు, కోస్గిలోని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టులో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, భూ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదాలు, ఎక్సైజ్, విద్యుత్ చోరీ, చిట్‌ఫండ్ తదితర కేసులను ఇరు పక్షాల అంగీకారంతో పరిష్కరించుకోవచ్చన్నారు. సమాచారం కోసం 0850 6281 129 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.